


సీపీఐ(ఎం) సభ్యుల సస్పెన్షన్

నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల మండలంలోని చిన్న ఆదిరాల గ్రామానికి చెందిన పార్టీ సభ్యులు దుబ్బ బాలస్వామి ,పోలే కృష్ణయ్యను సీపీఐ(ఎం) నుంచి సస్పెన్షన్ చేస్తూ వారి సభ్యత్వాన్ని తొలగించామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ,పి జగన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గత 15 సంవత్సరాలుగా సీపీఐ(ఎం) ప్రాథమిక సభ్యులుగా ఉండి నేడు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సూచన మేరకు వారిని సీపీఐ(ఎం) నుంచి తొలగిస్తూ వారి యొక్క సభ్యత్వాన్ని రద్దు చేశామన్నారు. ఇకనుంచి వారికి సీపీఐ(ఎం) కు ఎటువంటి సంబంధం లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి. జగన్ ప్రతిక విలేకర్లకు తెలిపారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 30 జులై 2023



ఘనంగా ' మొహర్రం '

నవతెలంగాణ - మిడ్జిల్,

మండల కేంద్రం,గ్రామాలల్లో మసీదుల వద్ద ఘనంగా 'మొహర్రం'పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా గ్రామాలలో ఇంటింటికి వెళ్ళగా మహిళలు చిన్నారులు మొక్కులు తీర్చుకున్నారు. బోయినపల్లి, మున్ననూరు, కొత్తూరు, అయ్యవారిపల్లి, వల్లభరావుపల్లి,వెలుగోముల గ్రామాలల్లో భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు చేశారు. డీఎస్పీ, సీఐ,ఎస్ఐలు, సిబ్బంది రెండు రోజులుగా గ్రామాలల్లో బందోబస్తు నిర్వహించారు.

గూడు కూలే.. గుండె చెదిరే

- కూలిన మట్టి మిద్దెలు
- 10 రోజులుగా కురుస్తున్న వర్షాలు
- 84 ఇళ్లకు పైగా నేలమట్టం
- గూడు చెదిరి నిరాశ్రులు అవుతున్న పేదలు
- బాధితులకు సొంతింటి నిర్మాణం చేసి ఇవ్వాలి : ఎ. రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

మట్టిమిద్దెలు, కాష గుడిసెలు నేల మట్టమయ్యాయి. జిల్లాలో 10 రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల చితిలావస్థకు చేరుకున్న ఇండ్లు కూలి నేలమట్టం అయ్యాయి. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు 84 ఇండ్లకు పైగా నేలమట్టమయ్యాయి. మట్టిమిద్దెల్లో ఉంటున్న పేదలు పక్కా ఇళ్ల నిర్మాణం చేసి ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదు. ఇళ్లు నేలమట్టమైన వాటిని పరిశీలించి బాధితులకు డబల్‌బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని పలు రాజకీయ పార్టీల నాయకులు కోరారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి పాలమూరు జిల్లాలో నేటికి పూరిగుడిసెలు, మట్టిమిద్దెలు మనకు దర్శనమిస్తుంటాయి. ఎప్పుడు కూలుతుందో తెలియని స్థితిలో ఇంట్లో తలదాచుకుంటారు. వారం రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలకు మట్టి మిద్దెలు కూలిపోతున్నాయి. పశువుల కొట్టాలు కూలి పదుల సంఖ్యలో గేదెలు మృత్యువాత పడిన ఘటనలున్నాయి. నాగర్‌కర్నూల్ - 25, వనపర్తి- 10 గద్వాల- 13, నారాయణపేట-16, మహబూబ్‌నగర్ జిల్లాలో 20 ఇండ్లు కూలిపోయాయి. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం యాదరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మైనార్టీకి చెందిన గులాం, రషీద్‌లకు చెందిన మట్టి మిద్దె కూలిపోయింది. గుంతకోడూరు గ్రామానికి చెందిన చింతకాయల వెంకటేష్ మట్టి ఇళ్లు కూలడానికి సిద్ధంగా ఉంది. రెండేళుగా ఇంటిపై ప్లాస్టిక్ కవర్ కప్పి ఇంట్లో తలదాచుకుంటున్నారు. జడ్చర్ల మండల కేంద్రంలో సంజీవయ్యనగర్ కాలనీలో దుబ్బ జంగయ్య ఇళ్లు పూర్తిగా నేలమట్టం అయ్యింది. పాత ఇండ్లు కావడం కూలిన సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఉట్కూరు మండలం చిన్నపొర్లకు చెందిన హజీం ఇల్లు కూలిపోయింది. ఇటువంటి ఘటనలు ఉమ్మడి జిల్లాలో 84 ఇళ్లు కూలిపోయాయి. వీరు గతంలో పాత ఇళ్ల స్థానంలో డబల్‌బెడ్‌రూములు నిర్మించి ఇవ్వాలని అధికారుల చుట్టూ తిరిగారు. అయినా ఫలితం లేదు. ఇప్పటికైనా వారి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పలు పార్టీల నాయకులు తెలిపారు.




మాకు ఇంకెప్పుడు ఇళ్లు నిర్మించి ఇస్తారు.

మాకు మూడు అర్రల మట్టి మిద్దె ఉంది. 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లు కూలిపోయే దశలో ఉంది. నాలుగేండ్లుగా ఇంటిమీద ప్లాస్టిక్ కవర్ కప్పి ఇల్లు తడవకుండా చూస్తున్నాం. భారీగా వర్షం వస్తే. ఇళ్లు కూలిపోయే అవకాశాలున్నాయి. మా పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని మాకు రెండు పడకల గదుల నిర్మాణం చేసి ఇవ్వాలని కోరుతున్నాం.

వెంకటేష్, గుంతకోడూరు, తాడూరు మండలం

డబల్‌బెడ్‌రూములు నిర్మించి ఇవ్వాలి.



మహబూబ్‌నగర్ జిల్లాలో కురిసిన వర్షాలకు అనేక ఇండ్లు నేలమట్టమయ్యాయి. జడ్చర్ల, మిడ్జిల్, వేముల, తదితర గ్రామాల పరిధిలో ఇళ్లు నేలమట్టం అయ్యాయి. అధికారులు వెంటనే స్పందించి నష్టాన్ని అంచాన వేసి ఆర్థిక సహాయంతో పాటు రెండు పడకల గదుల నిర్మాణం చేసి ఇవ్వాలి. ముఖ్యంగా అధిక వర్షాల సమయంలో ప్రజలను ప్రమాదాలకు దూరంగా ఉండేలా చైతన్యం చేయాలి.

ఎ, రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్ జిల్లా

30న సంకల్ప రథయాత్ర



మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని బాలస్వామి కోరారు. శనివారం ప్రభుత్వాస్పత్రి లో సీపీఎస్ ఉద్యోగులతో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సనాతన బాలస్వామి, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ మాట్లాడుతూ సంకల్ప రథయాత్ర 30వ తేదీన ఆర్‌అండ్ బి గెస్ట్ హౌస్ కు ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ ఎత్తున బైక్ లతో రావాలని కోరారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై క్లాక్ టవర్ వరకు ఉంటుందన్నారు. ఇందులో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ హజరౌవుతారని తెలిపారు. తర్వాత క్లాక్ టవర్ సర్కిల్లో సమావేశం ఉంటుం దన్నారు. సీపీఎస్ మహిళలు, వికలాంగులు ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలోతెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, జిల్లా కోశాధి కారి రాఘవేంద్ర, జిల్లా బాధ్యులు వెంకటయ్య గౌడ్ రాఘవేందర్ రెడ్డి,విజయ్ కుమార్,కృష్ణారెడ్డి, ఆంజనేయులు , లక్ష్మయ్య,శ్రీనివాసులు, రామా నాయుడు, వెంకటేష్, ప్రభులింగం, ప్రవలిక, శృతి, స్వప్న తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

' మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి '



మహబూబ్ నగర్ : మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసను అరికట్టి ప్రజల మధ్య శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. మణిపూర్ లో జరుగుతున్న హింసా ఘటనలను నిరసిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కురుమయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం మణిపూర్ రాష్ట్రంలో ప్రజల మధ్య చిచ్చు రేపుతోందని విమర్శించారు. మూడు నెలలుగా ఆ రాష్ట్రంలో ప్రజల మధ్య అశాంతి నెలకొందని, వందల మంది మృతి చెందారని,వేలాది మంది నిరాశ్రయు లయ్యారని తెలిపారు. శాంతిని నెలకొల్పాల్సిన కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా దాన్ని పెంచి పోషిస్తున్నాయన్నారు. పరిస్థితులను అదుపులో పెట్టలేని ఆ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లెల మాణిక్యం రాజు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రం లోని కొండల్లో ఉన్న విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్ట బెట్టడానికి బీజేపీ ప్రభుత్వం అక్కడ అల్లర్లను చేస్తోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వంతో మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిం దన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యం, కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్ ,ఉపాధ్యక్షులు వేణు , శేఖర్ , సాయిబాబు , సురేష్ , రాజ్ కుమార్ ,రాము పాల్గొన్నారు.

ప్రజల మనిషి పండుగ సాయన్న



- మంత్రి శ్రీనివాస్ గౌడ్
- బహుజనుల పేదల కోసం కృషి..
- నవాబుపేటలో హాజరైనా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- ఘనంగా పండుగ సాయన్న జయంతి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

పేద ప్రజల దైవంగా పండుగ సాయన్న పేరు తెచ్చుకున్నాడని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణం వీరన్నపేటలోని పాలమూరు రాబిన్ హుడ్, పేద ప్రజల దైవం పండుగ సాయన్న మహారాజ్ గారి జయంతి సందర్భంగా వారి సమాధి దగ్గర ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా వీరన్నపేటకు వచ్చినప్పుడు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు వారి సమాధిని తొలిసారి సందర్శించి నివాళులు అర్పించామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం వారి సమాధిని అభివృద్ధి చేశామన్నారు. వారి వారసులను గుర్తించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించామన్నారు. వారికి వారి విద్య అర్హతలను బట్టి అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలను కల్పించి గౌరవిస్తున్నామన్నారు. పండుగ సాయన్న గారి జీవిత చరిత్ర పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆవిష్కరించామన్నారు. వారి చరిత్రను రాష్ట్రవ్యాప్తంగా తెలిసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్.పండుగ సాయన్న పేద ప్రజలకు దైవం.. పేదల కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప యోధుడు గా అభివర్ణించారు. మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్. సాయన్న ఎక్కడ అడుగుపెడితే అక్కడ పేద ప్రజలు పండుగ చేసుకునేవారని గుర్తు చేశారు. అనంతరం పట్టణంలోని పద్మావతి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ కేసి నరసింహులు, చైర్మన్ గంజి వెంకన్న, ముదిరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ ముదిరాజ్, పలువురు కౌన్సిలర్లు కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, యాసీన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ పండుగ సాయన్న వారసులు యాదయ్య, నరసింహ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాలానగర్ :బహుజనులలోని పేదల కోసం పోరాటం చేసినవారు పండుగ సాయన్న అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నవాబుపేటలో నిర్వహించిన పండుగ సాయన్న జయంతికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పండుగ సాయన్న ఒక ప్రాంతానికి పరిమితం కాదని ,ఆనాటి బహుజనులలో ఉన్న పేదల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల వారందరికీ అన్నం పెట్టిన మహనీయుడన్నారు. స్వరాష్ట్రంలోనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.




గండీడ్ :మండల కేంద్రంలో శనివారం పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని గోపాల్ మాట్లాడుతూ ముదిరాజులు ఆర్థికంగా,విద్యా, వైద్య,ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందాలన్నారు.అన్ని రంగాల్లో పాలుపంచుకోవాలని ఒకరికి ఒకరు ఐక్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షకార్య దర్శులు,బోయిని గోపాల్,రాకం కేశవులు,కార్యనిర్వాహక సభ్యులు అంజలయ్య, వెంకటయ్య,బంటు అంజనేయులు,బీసీ విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్ ,కొత్త గోపాల్, మండల పెద్దలు కొమిర లక్ష్మయ్య,దోమ.వెంకటయ్య, బంటు నర్సప్ప,గిర మొని లక్ష్మీనారాయణ, బీజేపీ రాములు, సర్పంచులు హనుమంతు,గోపాల్, వెంకటయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ముదిరాజు బంధుమిత్రులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

- మున్సిపాలిటీ ప్రతి వార్డులో సీసీ రోడ్లు,
- డ్రయినేజీలు 100శాతం పూర్తి చేస్తా
- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మున్సిపాలిటీలో రూ.44 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో 100శాతం సీసీ రోడ్లు, డ్రయినేజీలు పూర్తిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో రూ.44.00 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపన చేశారు. మొదటగా 25వ వార్డు లక్ష్మీనగర్ కాలనిలో రామాలయం ప్రాంగణంలో రూ.15.00 లక్షలతో కమ్యూనిటీ హల్, ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. 20వ వార్డులో రూ.20.00 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీకి శంకుస్థాపన చేశారు. అనంతరం 9వార్డు బాలమ్మ గుడిసెలు కాలనిలో రూ.9.00 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మూడ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలస్యంగా వర్షాలు..

మొలకెత్తని విత్తనాలు

- రైతులు సాగుచేసిన విత్తనాలు
- మోలుపు..కలుపు ఒకేసారి
- అన్నదాత అప్పులపాలు
- తుఫానుకు నష్టపోయిన రైతన్న పంటలు
- వరిపై రైతన్న మగువ

నవ తెలంగాణ -బాలానగర్

జిల్లాలో గత వారం రోజుల నుంచి కురిసిన తుమ్మురు వర్షానికి రైతన్నలు సాగుచేసిన పత్తి. మొక్కజొన్న .కంది వర్ష ఆధారానికి రైతన్నలు సాగుచేసిన పంటలు నీరు పట్టి పనికిరాకుండా పోయాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఈ సంవత్సరం అధికంగా పంటలు పండుతాయని ఉద్దేశ్యంతో అధిక ధరలు పెట్టి విత్తనాలు రసాయన ఎరువులు తెచ్చి ఆలస్యంగా వర్షాలు వచ్చాయి.జులై మొదటి వారంలో రైతన్నలు విత్తనాలను సాగు చేశారు. జులై చివరి వారంలో ఏకధాటిగా తుంపర్ వర్షం రావడంతో విత్తనాలు మొలకెత్తలేదని రైతులు తెలిపారు. అంతేకాకుండా విత్తనాలు సాగుచేసిన పొలాల్లో తుంకూరు వర్షానికి మలుపు కలుపు ఒకేసారి రావడంతో రైతులు కలుపు తీయని పరిస్థితిలో ఉన్నారు. బోరుబావుల కింద సాగుచేసిన వరినారులు మాత్రం కళకళలాడుతున్నాయి. గత్యంతరం లేక రైతులు వరిపై మగువ చూపుతున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని బాలానగర్ మండల రైతులు కొరారు.



విద్యారంగ సమస్యల పరిష్కారంపై జీపు యాత్ర



- టౌన్ చేరుకున్న సమరభేరి జీపు యాత్ర
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు జిప్ యాత్ర చేపట్టినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. శనివారం జీపు యాత్ర జిల్లా కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్కారం కొరకై 26వ తేదీన నవాబ్ పేట మండల కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రారంభించినట్లు వారు తెలిపారు. 17 మండలాలు సుమారు 650 కిలో మీటర్లు తిరుగమని అన్నారు. చాలా గురుకులాల్లో కేజీబీవీ మరియు జనరల్ హాస్టల్లో చాలా సమస్యలు ఉన్నాయని వారు ఉన్నారు. ఈ సమస్యల పై త్వరలో కలెక్టర్ దృష్టికి తిసుకెళ్తమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రకటించిన విషయం గుర్తు చేశారు. కానీ అధికారం చేపట్టి నేటికి 9 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఈ జిల్లాలో అధికారులు ఉన్న సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేసిన పరిస్థితి లేదన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న కేజీబీవీలు ,గురుకుల పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. ఏ యొక్క కేజీబీవీలో సీసీ కెమెరాలు లేని పరిస్థితి ఉందన్నారు. చాలా కేజీబీవీలల్లో పాఠ్యపుస్తకాలు ,ల్యాబ్‌లు లేవన్నారు. దీంతో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ ఐదు రోజులపాటు చేసిన సమరభేరి జీ యాత్రలో వచ్చిన సమస్యలపై త్వరలో కలెక్టరేట్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమరభేరి జీపు యాత్రలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు భరత్,నాయకులు మణికంఠ, రాధిక, మమత, శ్రీనాథ్, కార్తీక్ ,దస్తప్ప, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- తొలి విడతలో 10వేల మందికి లక్షరూపాయల సాయం
- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మైనార్టీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎం ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 12 మైనార్టీ గురుకులాలు ఉండేవన్నారు. మైనార్టీల్లో విద్యాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ 204 గురుకులాలను ఏర్పాటుచేయగా ఇవి అప్ గ్రేడ్ అయి కళాశాలలుగా కొనసా గుతున్నట్లు తెలిపారు. బ్యాంక్ లింకేజీతో సబ్సిడీ రుణాల విషయంలో మైనార్టీ యువత ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా .సీఎం కేసీఆర్ ఎంతో సహృదయంతో 100 శాతం సబ్సిడీతో లక్షరూపాయల ఆర్థిక సాయం పథకాన్ని తీసుకొచ్చినట్లు



తెలిపారు. రాష్ట్రంలో తొలి విడతలో10 వేలమంది మైనార్టీ నిరుద్యోగ యువతకు రూ. లక్ష ఆర్థికసాయం అందిస్తామని, త్వరలో రెండో విడత లో మరో 10 వేల మందికి ఇస్తామని తెలిపారు. గత ఏడాది డిసెంబర్లో సబ్సిడీ రుణాలకు 2లక్షలకుపైగా దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. వీటిలో అర్హతగల వారికి లక్షసాయం అందజేస్తామని తెలిపారు. కేవలం క్రిస్టియన్ మైనార్టీ నిరుద్యోగ యువత లక్షసాయం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో మైనార్టీ నిరుద్యోగ యువత కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకం తీసుకొచ్చినందుకు రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల తరఫున సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 5 మైనార్టీ కమ్యూనిటీ ప్రొడక్ట్ గార్మెంట్స్ ట్రైనింగ్ సెంటర్లు మంజూరు చేసామని, ఇప్పటికే సిద్ధిపేట లో ప్రారంభమైందన్నారు. త్వరలో మహబూబ్‌నగర్, వనపర్తిలో సెంటర్లను ప్రారంభిస్తామని తెలిపారు. 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు చేసిందేమిలేదని చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ విమర్శించారు. మైనార్టీలకు ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదని ఆరోపించారు, మైనార్టీలను కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు గా వాడుకున్నదని విమర్శించారు.4 శాతం రిజర్వేషన్లు అమలుచేశామని కాంగ్రెస్ అంటుందని, 2004లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడూ టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉందని, అప్పటి సీఎం వైఎస్ఆర్, కేసీఆర్ ఆలోచన వల్లే రిజర్వేషన్లు అమలుచేసినట్లు గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మోసిన్ ఖాన్, ఎండీ.మోసిన్, ఇద్రీస్, మోసీన్, సయ్యద్ సుల్తాన్. ఇమ్రాన్, మేరాజ్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.



పత్తి రైతులను ఆదుకోవాలి



ఊట్కూర్ : నిరంతరంగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలో పత్తి పంటకు వైరస్ వచ్చి ఆకులు ఎండిపోయి పత్తి మొలకలు చనిపోతున్నాయి. కావున పత్తి రైతులకు ఎకరాకు రూ.20వేలు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని జిల్లా జల సాధన సమితి కో-కన్వీనర్ హెచ్.నర్సింహా శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పత్తి విత్తనాలు నాటే సమయంలో వర్షాలు సకాలంలో పడక ఒకటికి రెండుసార్లు విత్తనాలు నాటారు. మొలచిన పత్తి మొలకలు నిరంతరం వర్షాలు పడటం వల్ల వైరస్ సోకి ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి విత్తనాలకు,కలుపు తీయుటకు, డీఏపీ పిచికారి మందులకు సుమారు ఒక ఎకరాకు రూ.20వేల వరకు పెట్టుబడి పెట్టారని చెప్పారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని పత్తి రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి



ఉండవెల్లి : మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అధికారులు ప్రజాప్రతినిధులు ట్యాంకర్ల ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలం కేంద్రంలో సీఐటీయూ కార్యాలముందు ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా మిషన్ భగీరథ నీళ్ల రాకపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్ ట్యాంకర్ ఏర్పాటు చేసినా కొద్ది మందికి మాత్రమే నీళ్ల సరిపోతున్నాయని చాలామంది నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఐదు, ఆరు ట్యాంకర్లను ఏర్పాటు చేసి మండల కేంద్రంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గడ్డం వెంకట్రాముడు, సూరి, తేజ పాల్గొన్నారు.

ఉతత హాస్టల్ వసతి దరఖాలు ఆహ్వానం

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల కేంద్రంలోని బీసీ విద్యార్థుల వసతి గృహంలో ఉచితంగా 70మంది విద్యార్థులకు వసంత గృహంలో ఖాళీగా ఉన్నట్లు ధరూరు మండల అధికారి వార్డెన్ నర్సింలు తెలిపారు. ఉచిత హాస్టల్ వసతి కోసం బీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

డీఎస్పీ, సీఐలకు సన్మానం



గట్టు : జోగులాంబ గద్వాల జిల్లాకు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ, సీఐలను గద్వాల డీఎస్పీ కార్యాలయంలో శని వారం గద్వాల డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాసులును గట్టు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా అఖిలపక్ష నాయకుల డిమాండ్



కృష్ణ : జాతీయ రహదారిపై ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయని రోడ్డు కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా అఖిలపక్ష నాయకులు కాంగ్రెస్, బీఎస్పీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, లక్ష్మీ నారా యణలు డిమాండ్ చేశారు. శనివారం కృష్ణా మండలం గుడెబల్లూర్ గ్రామ 167వ జాతీయ రహదారి థై రోడ్ వద్ద జరిగిన రెండు ప్రమాదాలకు రోడ్డు కాంట్రాక్టర్ నైతిక బాధ్యత వహించాలని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కనీస జాగ్రత్తలైన సిగ్నల్ గాని, స్పీడ్ లిమిట్ బోర్డులు, ప్రమాద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్ గాని ఏర్పాటు చేయలేదన్నారు. నాణ్యతలేని రోడ్డుపై ప్రమాదాలు జరిగి ప్రయాణికులు చస్తుంటే ప్రభుత్వం పరిశీలించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. క్షణంలో రాయచూరు నుంచి నారాయణపేటకు వెళ్తున్న నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి తన వాహనాన్ని ఆపి అక్కడ ఉన్న సమస్యను తెలుసుకు న్నారు. వెంటనే స్పందించి జాతీయ రహదారి డిపార్ట్మెంట్ అధికారులకు లెటర్ రాసి దీనిపై చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గజ్జి ఆంజనేయులు, నారాయణ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బీ.కృష్ణ, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

కంపెనీ యాజమాన్యం కేసులు నమోదు చేయాలి



మరికల్ : మండల పరిధిలోని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని కంపెనీ ఎదురుగా శనివారం ఎక్లాస్పూర్ గేటు దగ్గర జరుగుతున్న నిరవధిక రిలే ధర్నా 29వ రోజుకు చేరుకుంది. ధర్నాను కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇథనాల్ ఉత్పత్తులను దొంగచాటుగా ప్రారంభించడమే కాకుండా వ్యర్థ పదార్థాలను, విషరసాయనాలను మన్నెవాగులోకి వదిలిపెడ్తున్నారన్నారు. జీరో లిక్విడ్ డిచార్జ్ అని కంపెనీ యజమానులు చెప్పడం ఒట్టి బూటకం అని తేలిపోయిందన్నారు. కంపెనీ అసలు రంగు బయట పడిందన్నారు. ఇథనాల్ కంపెనీ రద్దుకోసం చేస్తున్న పోరాటంలో ప్రతీ ఒక్కరు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో నరేష్, రాజు, మమత, లింగమయ్య, రామచంద్రయ్య, మధు, నరేందర్, మాధవరెడ్డి, పావని, చంద్రుడు, కేఎస్‌పీఎస్ నాయకులు బండారి నర్సప్ప, టీవీవీ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

థైరాయిడ్ ఆపరేషన్ విజయవంతం

గట్టు : మండలం వాయిల్‌కుంట తాండాకు చెందిన నాగమ్మ 15ఏళ్లుగా 'థైరాయిడ్' సమస్యతో బాధపడుతున్న ఆమెకు ఉచితంగా థైరాయిడ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కేపీఎల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భాస్కర్, డా.కిరణ్(అయిజ), జనరల్ అనస్థీషియా డా.వినోద్‌లు నాగమ్మకు విజయవంతంగా ఈ థైరాయిడెక్టమీ ఆపరేషన్ నిర్వహించి గడ్డను తొలగించారు. గట్టు మండలంలోని వాయిలకుంట తాండాను భారతీయ వైద్య సంఘం ఐఎంఏ గద్వాల శాఖ దత్తత తీసుకున్నది. తాండవాసుల్లో ఆహారం, ఆరోగ్యం, వైద్యం, పారిశుద్ధ్యంలో భాగంగా నాగమ్మకు ఆపరేషన్ చేశారు. వైద్యులకు కుటుంబసభ్యులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే సమస్యల పరిష్కారం

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-వనపర్తి

రాష్ట్రంలో బీఆర్ఎస్‌తోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర వ్యవసా య మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సము దాయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని గట్ల ఖానాపూర్, నాగులకుంట తండా, గొర్మిలకుంట తండా వాసులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, విద్యుత్, రవాణా వ్యవస్థల తీరు సంపూర్ణంగా మారిందన్నారు. సాగునీటి రాకతో సాగు పెరిగి వలసలు ఆగిపోయాయన్నారు. రైతు లు, రైతు కూలీలకు చేతినిండా పని దొరుకుతున్నద న్నారు. వలస వెళ్లిన దుస్థితి నుండి మన గ్రామాలకే వలసలు వస్తున్నారన్నారు. అందుకు కారణం ప్రతి చేనుకు నీరు, ప్రతి చేతికి పని లక్ష్యంగా ముఖ్య మంత్రి కేసీఆర్ పనిచేస్తు న్నారన్నారు. దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ ముందున్నదన్నా రు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల న్నారు. గట్ల ఖానాపూర్ నాగులకుంట తండా, గొర్మిలకుంట తండాకు బీటీ రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు ఫోన్‌లో జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరి స్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో గట్ల ఖానాపూర్ సర్పంచ్ హన్మంతు, వార్డు మెంబర్ పాత్లావత్ కృష్ణ, మన్యం, పాత్లావత్ తిరుపతి, అంగోత్ మన్యం, అంగోత్ శ్రీను, గోపాల్, రవి, మూర్తి పాల్గొన్నారు.

మణిపూర్ దుండగులను వెంటనే శిక్షించాలి : కేవీపీఎస్



వనపర్తి : మణిపూర్ ఘటనలకు బాధ్యులైన దుండగులను వెంటనే శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలను నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా జరుగుతున్న సంఘటనలపై ప్రధానమంత్రి తక్షణమే జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని పదవి నుంచి తప్పించి, రాష్ట్రపతి పాలన అమలు చేయాలన్నారు. దాడులకు, హత్యాకాండాకు పాల్పడి, గిరిజన మహిళలపై అత్యా చారం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మైతీలు, కుకిల మధ్య చర్చలు జరిపి శాంతిని నెలకొల్పాలన్నారు. జాతుల మధ్య వైరుధ్యం హింసకు దారి తీస్తుందన్నారు. దేశానికి మంచిది కాదని, అందుకే పరిస్థితి అదుపులోకి వచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు గట్టన్న, బీసన్న, శివ, రంజిత్, శరత్, మధు, రాజేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, సహాయ కార్యదర్శి సాయిలీల, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కల్యాణ్ పాల్గొన్నారు.

మతాలకతీతంగా పీర్ల పండుగ



నవతెలంగాణ-వనపర్తి :

కుల మతాలకు అతీతంగా నిర్వహించుకునేది పీర్ల పండుగ అని ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మొహర్రం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంతోపాటు పెద్దగూడెంలో మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పీర్లను శనివారం దర్శించుకున్నారు. పెద్దగూడెం ప్రజలు మాజీ మంత్రి చిన్నారెడ్డికి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీర్ల పండగను హిందూ, ముస్లిం అనే తేడా, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా ఘనంగా నిర్వహిస్తారన్నారు. వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పీర్లను దర్శించుకుని వనపర్తి జిల్లా ప్రజలు అందరూ సంతోషంగా ఆయురా రోగ్యాలతో ఉండాలని, ప్రజలు ఏ మంచి కార్యక్రమం మొదలు పెట్టినా అది విజయవంతం కావాలని మాజీ మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండన్న, వెంకటయ్య, బాలరాజు, రాములు, కురు మూర్తి, రొయ్యల శివన్న, నవీన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్య క్షులు రోహిత్, దిలీప్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో.. : ఆత్మకూరు, అమరచింత మండల పరిధిలోని అమరచింత పట్టణంలో ప్రతి సంవత్సరం మొహర్రం పండుగ ఘనంగా నిర్వహి స్తారు. శనివారం రాత్రి నుండి పట్టణంలోని పెద్ద పీర్ల మసీదు దగ్గర ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పెద్ద పీర్ల మసీదును దర్శించుకుని పీర్లకు దట్టి, పూలమాలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, కో-ఆప్షన్ సభ్యులు రఫీ, బీఆర్ఎస్ నాయకులు ఎస్.ఏ.రాజు, మైకుల మహమూద్, తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్లలో.. : మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, గోపాల్‌దిన్నె, కల్వరాల, తూము కుంట, బొల్లారం తదితర గ్రామాలలో హిందూ ముస్లింల మతసామరాస్యానికి ప్రతీకగా మొహర్రం పండుగను హిందువులు, ముస్లిం సోదరులు కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ ఆసు పత్రిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ ఆదేశానుసారం శనివారం ప్రభుత్వ ఆసు పత్రిని సందర్శించారు. వర్షాల కారణంగా దెబ్బ తిన్న టువంటి ఆసుపత్రి గోడలను, పైకప్పులను తాత్కాలి కంగా మరమ్మత్తులు చేయించాలని, అలాగే గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసిన పీహెచ్‌సీ కాంప్లెక్స్ పనులను త్వరగా ప్రారంభించాలని మున్సిపల్ ఏఈ రమేష్ నాయుడు, సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిప ల్ వైస్ చైర్మన్ కర్రేస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు వేణు యాదవ్, ఎద్దుల సాయినాథ్, మున్సిపల్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.





శివకుమార్‌రెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్‌దిన్నె గ్రామానికి చెందిన జి.నిర్మల, కృపాకర్‌రెడ్డిల కుమారుడైన జి.శివకుమార్ రెడ్డి హైదరాబాదులో తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో ఉద్యోగం పొందాడు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ, గ్రామ రైతుల ఆధ్వర్యంలో శనివారం గ్రామపంచాయతీ దగ్గర శివకుమార్‌రెడ్డిని గ్రామ సర్పంచ్ విజయ్, ఉపసర్పంచ్ కురుమయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కురుమయ్య, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, సింగల్ విండో డైరెక్టర్ ఎల్లస్వామి, వార్డు మెంబర్ లలితమ్మ, మహిళా సంఘం నాయకురాలు కవిత, రైతులు కాజేశ్వర్‌రెడ్డి చింతలయ్య రాములు, రవిల సమక్షంలో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్ విజయ్, జిల్లా అధ్యక్షులు డి.బాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న ఉద్యోగ పోటీ పరిస్థితులలో బాగా చదివి మంచి ఉద్యోగం పొంది వారి కుటుంబానికి, గోపాల్‌దిన్నె గ్రామానికి పేరు తెచ్చినందుకు వారిని అభినందిస్తూ, రానున్న రోజుల్లో మన గ్రామం నుండి మంచిగా చదివి ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. అదేవిధంగా చదువే సమాజంలో ఉన్నత స్థితిలో నిలబెడుతుందని, ఆత్మగౌరంతో నిలబడడానికి అవకాశం ఉంటుంది. మన ఊరికి పేరు తేవాలని వారు కోరారు.

మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దు : ఎస్ఐ

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని కృష్ణా నది పరవాహక ప్రాంతంలోనీ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జూరాల ప్రాజెక్టు నందు వరద ప్రభావం ఎక్కువ కావడంతో 31గేట్లు తెరిచినందున, నది ఎక్కువగా ప్రవహించే అవకాశం ఉన్నందున, నది పరివాహక రైతులు ఎవరు నదిలోకి వెళ్ళవద్దని, మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

బీచుపల్లి కృష్ణమ్మ పరవళ్ళు నది



ఇటిక్యాల : మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రం బీచుపల్లి ఆంజనేయస్వామి కృష్ణా నదికి ఎగువన కురిసిన అధిక వర్షాల వలన జూరాల ప్రాజెక్టు నుండి బీచుపల్లి కృష్ణానదికి వేగవంతమైన ప్రవాహంతో నాగార్జున సాగర్, శ్రీశైలం వైపు వస్తుంది. బీచుపల్లి దగ్గర పుణ్యక్షేత్రం కావడం వలన అనేక రాష్ట్రాలు, జిల్లాల నుండి అధిక సంఖ్యలో పర్యాటకులు స్నానం ఆచరించడానికి ఇక్కడికి వస్తున్నారు. కావున నది స్నానాలు చేసే సమయంలో వారికి అవగాహన లోపంతో ప్రమాదాలకు గురి కాకుండా అక్కడ మత్స్యకార సిబ్బంది సూచించిన సూచనల ప్రకారంగా అనుసరించుకోవాలి. ప్రమాదాలు జరగకుండ మొదటి ఘాటును మాత్రమే వాడుకోవాలి. రెండో గాటును వాడకుండా తాడుతో బంధించారు. దేవాలయ సిబ్బందికి, అధికారులకు పర్యాటకులు సహకరించి ప్రమాదాలకు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా నది పరివాహక ప్రాంతాల పక్కన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సర్పంచ్ నర్సమ్మ సుధాకర్ రెడ్డి తెలిపారు. రెవిన్యూ సిబ్బంది, పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా సిబ్బందిని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ప్రమాదం హెచ్చరిక బ్యానర్లు కూడా ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.

జూరాల 30 గేట్లు ఎత్తివేత

- జూరాలకు పోటెత్తిన వరద ప్రవాహం.



ధరూరు : జోగులంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో శనివారం ఎగువ ప్రాంతం నుంచి జూరాల ప్రాజెక్టుకు వరదనీరు కోటక్ నుంచి వరద ప్రవాహం వస్తోంది. జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి 1,90, వేల క్యూసెక్కుల నీరు చేరింది. ఇన్ ఫ్లో : 1,90,700 క్యూ సెక్కులు, ఔట్ ఫ్లో : 1,24,296 క్యూ సెక్కులు, పూర్తిస్థాయి నీటిమట్టం :1045 ఫీట్లు ఉంది. ప్రస్తుత నీటిమట్టం: 1041.273 ఫీట్లు ఉందని పీజేపీ అధికారులు తెలిపారు. పూర్తి నీటి సామర్థ్యం: 9.657 టీఎంసీలు ఉండగా ప్రస్తుత నీటి నిల్వ: 4.763 టీఎంసీలు వచ్చాయన్నారు. దీంతో ఎగువ, దిగువ, జూరాల నుంచి 6 యూనిట్స్‌తో విద్యుత్ ఉత్పత్తికి నీటి విడుదల చేస్తున్నామని తెలిపారు. జూరాలలో 30 గేట్లు ఎత్తి గేట్ల ద్వారా ఒక్క లక్ష 52 వేల క్యూసెక్కుల నీరును గేట్ల ద్వారా వదులుతున్నారు. జూరాల జల విద్యుత్ కేంద్రం ద్వారా ఆరు యూనిట్లలో 28వేల క్యూసెక్కుల నీరును జల విద్యుత్ కేంద్రం ద్వారా వదులుతున్నారు. నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 750 భీమా లెఫ్ట్‌వన్ 1650 ఎడమ కాలువకు 650 కీసర తీరని వదులుతున్నారు. అదేవిధంగా జూరాల నుంచి శ్రీశైలం డ్యామ్‌కు దిగువ ప్రాంతానికి ఒక్క లక్ష 82 వేల 963 క్యూసెక్కుల నీరును దిగువ ప్రాంతానికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డుల ప్రధానం



నవతెలంగాణ -వనపర్తి

జూన్-జూలై మాసాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వనపర్తి డిపో పరిధిలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఆర్టీసీ మహబూబ్‌నగర్ రీజియన్ డిప్యూటీ శ్యామల సంస్థ తరపున శనివారం ఉద్యోగులకు అవార్డులను ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ అధ్యక్ష తన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబ్‌నగర్ రీజియన్ డిప్యూటీ ఆర్ఎం శ్యామల జూన్, జులై నెలలో ఏపీక్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు టీండ్రైవర్లు, కేఎమ్‌పీఎల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు, బస్సులు ఫెయిల్యూర్ కాకుండా మెయింటెనెన్స్ చేసిన మెకానికులకు, ఈ మధ్యకాలంలో ఆర్టీసీ ప్రయాణికులకు ఆర్థిక భారం పడకుండా ప్రవేశపెట్టిన టీ9, టీ30 టికెట్లను ఎక్కువగా అమ్మిన కండక్టర్లను ఘనంగా సన్మానించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన 23మంది ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి డిపో ఉద్యోగస్తులు రాబోయే కాలంలో ఇదేవిధంగా సమిష్టి కృషితో వనపర్తి డిపోను లాభాల బాటలో నడిపిస్తూ ప్రతి ఒక్క ఉద్యోగి ఇంకా ఎన్నో అవార్డులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఫోర్‌మెన్ యాదయ్య, అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి ఇతర అధికారులు మహిళా కండక్టర్లు నవనీత, భారతమ్మ అధిక ఉద్యోగులు సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఐక్యం కావాలి



నవతెలంగాణ-వీపనగండ్ల

మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మత్స్య కార్మికులు ఐక్యం కావాలని వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట బాలరాజు, వాకిటి ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో మత్స్య కార్మిక పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ పండుగను ఘనంగా మత్స్య కార్మికులు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ మత్స్య కార్మిక సమస్యల పరిష్కారం కోసం ముందుండి పని చేస్తామని కార్మికులు ఐక్యంగా ఉండాలన్నారు. రాజ్యాధికారం దిశగా ముందుండాలన్నన్నారు. ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలను, ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మత్స్య సహకార సంఘం నాయకులు వారిని పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పెబ్బేటి, మల్లికార్జున్, కొల్లాపూర్ సింగిల్ విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, పాన్‌గల్ ఎంపీటీసీ కృష్ణ, వెల్టూరు గ్రామ సర్పంచ్ పల్లె మధు, వీపనగండ్ల మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు చాపల వెంకటయ్య, అడ్వకేట్ ఉత్తరయ్య, గోవర్ధనగిరి గ్రామ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ మేకల సురేంద్రబాబు, కోశాధికారి పడిగన్న, తదితరులు పాల్గొన్నారు.

రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి

ధరూర్ : మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ పాలమూరు జిల్లా వాసి పండుగ సాయన్న పేద, అట్టడుగు వర్గాల అభ్యున్నతికై 150ఏళ్ల క్రితం అప్పటి భూస్వామ వ్యవస్థను ఎదిరించిన వీరుడని, నిజాం నవాబులు, బ్రిటిష్ వారిని ఎదురు నిలిచి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న పండుగ సాయన్న జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల న్నారు. దక్షిణ తెలంగాణలో ఇప్పటికీ జానపద పాటల్లో సజీవంగా నిలిచిన యోధుడన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, మండల నాయకులు అడవి ఆంజనేయులు, ఆంజనేయులు, కృష్ణ, కృష్ణ, ప్రేమ్‌రాజ్, తిమ్మప్ప, లక్ష్మన్న, గోపాల్, మీసాల కిష్టన్న, వెంకట్ రాములు, ఆశన్న నేతన్న, భూపతి నాయుడు, రమేష్, పాల్గొన్నారు.



హోటల్‌లోకి దూసుకుపోయిన లారీ

- కాంట్రాక్టర్ తప్పిదం వల్లే ప్రమాదాలు
- నిలిచిన బస్సును ఢీకొన్న టిప్పర్



నవ తెలంగాణ -కృష్ణ

అతివేగంతో వస్తున్న సిమెంట్‌లోడ్ లారీ రహదారి పక్కనే ఉన్న ఓ హోటల్‌లోకి దూసుకు పోయింది. శనివారం నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడేబల్లూరు గ్రామం 167వ జాతీయ రహదారి థైరోడ్ దగ్గర కర్ణాటక రాష్ట్రం యాదగిరి నుంచి రాయచూర్ వైపు వెళ్తున్న సిమెంట్‌లోడ్ లారీ అతివేగంతో రావడంతో అదుపుతప్పి రహదారి పక్కన ఎదురుగా ఉన్న హోటల్‌లోకి దూసుకుపోయిందని, ఆ సమయంలో హోటల్‌లో ఎవ్వరు లేక పోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు. స్థానికుల సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇరువైపులా వెళ్తున్న వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోవడంతో మాగనూరు నుండి వచ్చిన డస్ట్ టిప్పర్ ఆగిన బస్సు కు ఢీకొని అదుపుతప్పి డివైడర్ పైకి దూసుకెళ్లడంతో పక్కనే ఉన్న నీటి కాలువ ధ్వంసం అయింది. ఈ ప్రమాదంలో అదృష్టవశత్తు ఎవ్వరికి ఏ ప్రమాదము జరగలేదు. పోలీసులు సహాయ చర్యల్లో భాగంగా ప్రొక్లైనారు ద్వారా లారీ క్యాబినలు బయటికి తీసి ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు. ఈ ప్రమాదాలన్నీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ తప్పిదం వల్లనే జరుగుతున్నా యని కనీసం ప్రమాద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు గాని ఏర్పాటు చేయకపోవడం వల్లనే ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, వాహనదారులు ఆరోపించారు. ఈ ఘటనలపై కృష్ణ ఎస్ఐ విజయభాస్కర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దు : పీవైఎల్

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

గురుకులాల్లో జేఎల్, డీఎల్, టీజీటీ, పీజీటీ, లైబ్రేరియన్ ఉద్యోగ నియామక పరీక్షల నిర్వహణ కోసం సెంటర్స్ కేటాయింపు చూస్తుంటే నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్నట్లు ఉందని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.కాశీనాథ్, కె.ఎస్.ప్రదీప్‌లు అన్నారు. ఆగస్ట్ 1 నుండి 23 వరకు వసుసగా జరిగే జేఎల్, డీఎల్, టీజీటీ, పీజీటీ, లైబ్రేరియన్ అభ్యర్థులకు కేటాయించిన పరీక్ష కేంద్రాలు ఒక్కో పరీక్షకు ఒక్కో సెంటర్‌లో పెట్టి, అభ్యర్థులకు పరుగు పందెం పెట్టినట్టుందన్నారు. పరీక్ష రాసే వారిలో వికలాంగులు, గర్భిణీ, పిల్లల తల్లులు సైతం ఉంటారని తెలిసి కూడా ఇలా సెంటర్స్ వేయడం శోచనీయమన్నారు. ఈ సమస్యను పీ.వై.ఎల్ నాయకత్వం గురుకుల బోర్డ్ కన్వీనర్ మల్లయ్య బట్టుకి జూన్ 30న వినతి పత్రం ఇచ్చామన్నారు. ఇలా కేంద్రాలు వేసి, అభ్యర్థులు కోర్టుకి వెళ్లేలా చేసి, పరీక్షలు జరగకుండా చేసేలా చేయడం సరికాదన్నారు. తక్షణమే రోజుకి రెండు షిఫ్టుల్లో పరీక్షలు, అది కూడా జిల్లా సెంటర్లలో నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.



కొల్లాపూర్ పట్టణ అభివృద్ధి పనులకు భూమి పూజ

కొల్లాపూర్ : పలు వార్డులలో పర్యటించి నూతన సీసీ రోడ్లు,సైడ్ కాలువల నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర చారి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సూచనల మేరకు, వారి సహాయ సహకారాలతో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర చారి కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 17 వార్డులలో పర్యటించి నూతన సీసీ రోడ్లు,సైడ్ కాలువల నిర్మాణానికి బస్ స్టాండ్ ఎదురుగా సీసీ రోడ్డు వెడల్పు చేయడానికి భూమి పూజ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో కొల్లాపూర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నమని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో మున్సిపాలిటికి స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు అయ్యాయని..నూతనంగా సీసీ రోడ్లు,సైడ్ కాలువలు నిర్మిస్తున్నామన్నారు. డివైడర్ పనులు పూర్తి అయ్యాయని, ,డివైడర్ పై మార్బుల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయని,సాధ్యం అయినంత త్వరలో డివైడర్ మధ్యలో నూతన మొక్కలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా చైర్మెన్ తో పాటు మున్సిపల్ ఏ.ఇ విద్యాసాగర్ రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ , కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.



సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ముందుంజా : ఎంపీ

వంగూరు : వినుత సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలకు అందిస్తూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వంగూర్ మండలంలోని వంగూర్ గ్రామానికి చెందిన సయ్యద్ మహమూద్ 18000 వేలు పోల్కంపల్లి గ్రామానికి చెందిన కుమ్మం శాంతమ్మ 19000 వేలు. సుర్విచంద్రయ్య 9000 వేల. మంజూరైన చెక్కులను శనివారం ఎంపీ పోతుగంటి రాములు హైదరాబాద్ నగరంలోని తన ఛాంబర్ లో లబ్దిదారునికి అందజేశారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆపన్న హస్తం లాంటిదని అన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షుడు బుదురు సాయన్న తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికలు

కందనూలు : జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు ఏడేడు పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న వారికి తెలియజేయునది ఏమనగా 5 సెప్టెంబర్ సందర్భముగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకై అర్హులైన వారి నుండి ప్రతిపాదనలు ఒకటవ తేదీలోగా జిల్లా విద్యాధికారి కార్యాలయము నాగర్ కర్నూల్ లో సంబంధిత మండల విద్యా అధికారుల నుండి ధ్రువీకరించి సమర్పించ వలసిందిగా కోరారు. ప్రధానోపాధ్యాయులు 15 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి ఉండవలెను. అలాగే ఉపాధ్యాయులకు 10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి ఉండాలి, మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి 998992 1105 మీ సంప్రదించగలరు తదుపరి వచ్చిన ప్రతిపాదనలు స్వీకరించబడవని తెలిపారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక భరోసా

కోడేరు : మండల కేంద్రానికి చెందిన 2009 - 10 బ్యాచ్ కి చెందిన వట్టెల బాలపీరు యాదవ్ ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. . అతని కుటుంబానికి ఉన్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అతనికి తమ వంతుగా చేతనైన సహాయం చేయాలని వారి యొక్క పదవ తరగతి క్లాస్ మెంట్ సభ్యులు అందరు కలిసి రూ. 77,000 రూపాయలను అతని పెద్ద కుమార్తె (వట్టెల కల్పన) పేరుపై సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ తీసి ఫిక్స్ డిపాజిట్ చేశారు. . ఈ యొక్క అమౌంట్ భవిష్యత్తులో వారి ఉన్నత విద్య అవసరాలకుఉపయోగ పడుతుందన్నారు. .ఈ కార్యక్రమంలో కాశీ యాదవ్, బద్దుల సురేష్, రవి, మల్లేష్, ఆది సాయిబాబు , రమేష్, రవీందర్ యాదవ్, శేఖర్ యాదవ్, కుర్మయ్య, రఫీ పాల్గొన్నారు.



త్వరలో ఫార్మసీ కౌన్సిల్ కు ఎన్నికలు

నవతెలంగాణ -కందనూలు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఫార్మసీ విద్యను పూర్తి చేసి వివిధ ప్రభుత్వ , ప్రయివేట్ రంగాల్లో విధులు నిర్వహిస్తున్నా ఫార్మసీస్టు, నిరుద్యోగ ఫార్మసీస్ట్ లను ఉద్దేశించి ఉమ్మడి జిల్లా ఫార్మా సొసైటి అధ్యక్షుడు దామాగట్ల కుమార్ మాట్లాడుతూ... త్వరలో తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ కు ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ నోటిఫికేషన్ ఇచ్చిందని తెలంగాణ రాష్ట్ర ఫార్మా సొసైటి అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి తెలిపారు. రెన్యూవల్ చేసుకునేందుకు ఈ జులై 31వ తేదీనే చివరి గడువు అని ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ వెబ్సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో చిరునామా, ఈమెయిల్, ఫోన్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలని కోరారు.

'రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న రూ. 3400 కోట్లు వెంటనే విడుదల చేయాలి '

నవతెలంగాణ- కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న రూ. 3400 కోట్లు వెంటనే విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ,, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో మినీ ఫంక్షన్ హాల్ లో సేవ్ ఆర్టీసీ అనే అంశంపై సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ,, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు మరియు ఆర్టీసీ పరిరక్షణ, ఆర్టీసీ కార్మికుల స్థితి గతులపై రౌండ్ టేబులు సమావేశం నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీలు, వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ట్రేడ్ యూనియన్ ల నాయకులు ఈ రౌండు టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఆనంద్ జి అధ్యక్షత వహించారు. అనంతరం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సీపీఐ(ఎం) జిల్లా వి, పర్వతాలు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం, శ్యాంప్రసాద్ రెడ్డి, ఐ ఎస్ టి యు సి జిల్లా అధ్యక్షులు లైలి, శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి కృష్ణాజి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, సిఐటియు ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, బి.ఎం.పి, నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్, బీఎస్పీ నాగర్కర్నూల్ మండల అధ్యక్షులు కళ్యాణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ,మాట్లాడుతూ రాష్ట్ర సిపిఐ, ఏఐటియూసి పిలుపు మేరకు సేవ్ ఆర్టిసి రౌండ్ టేబుల్ లో, ఆర్టిసి ని రక్షించే బాధ్యత ప్రజలదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడుగుజాడలలో నడవడం చాల ప్రమాదకరం అని అన్నారు. కేంద్రం 44 చట్టాలను రద్దు చేసిందని అందులో ట్రేడ్ యూనియన్ చట్టం అని, ఇప్పుడు ఆర్టిసి లో యూనియన్‌లను బీఆర్‌యస్ ప్రభుత్వం రద్దు చేసిందని, అక్కడ కార్మికులను యాజమాన్యం వేదిస్తున్నదని అన్నారు. వెంటనే ఆర్టిసి లో ఎన్నికలు జరిపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న డబ్బు రూ.లు3400బి కోట్లు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టిసి ప్రముఖ పాత్ర వహించిందని,కాని తెలంగాణ రాష్ట్రంలో వారికి ప్రభుత్వం బానిసలుగా చూస్తుందని,ఆర్టిసి పరి రక్షణ లోకే సి ఆర్ ప్రభుత్వం విఫలం చెందారని ఆర్టిసి ని ప్రజా రవాణా సంస్థ గా కాకుండా లాభ నష్టాల ప్రాతి పదికన చూస్తుందని, నిధులు ఇవ్వడం లేదని అన్నారు. చంద్రబాబు నాయుడు హయంలో ఏఐటియూసి సిపిఐ 21 రోజుల పోరాటం ఫలితంగానే ఆర్టిసి కాపాడబడిందని అన్నారు. ఇప్పుడు కూడ ఐక్య పోరాటం చేసి రక్షించుకుంటుందని అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ బి ఆర్ యస్ ప్రభుత్వం ఆర్టిసి లో ఎన్నికలు జరపాలన్నారు. బకాయిలు అన్ని వెంటనే విడుదల చేయాలని అన్నారు ఈ సేవ్ ఆర్టీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వారందరికీ అన్ని రాజకీయ పార్టీలకు, కార్మిక సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.



మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న
- మండలంలో అలరించిన భక్తుల వేషధారణలు
- వైభవంగా ముగిసిన మొహర్రం వేడుకలు





తెలకపల్లి : హిందూ ముస్లింల సఖ్యతకు మతసామరస్యానికి చిహ్నంగా ప్రజలు అత్యంత వైభవంగా వారం రోజులపాటు నిర్వహించుకుంటున్న మొహర్రం శనివారం వైభవంగా ముగిశాయి. మొహర్రం సందర్భంగా శుక్రవారం రాత్రి సొంత గ్రామమైన గౌరవానికి చేరుకున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పీర్లకు తన మొక్కుబడులు చెల్లించుకుని మొహర్రం సంబరాలలో పాల్గొన్నారు అదేవిధంగా తెలకపల్లి మండలంలోని పెద్దూరు, తెలకపల్లి, గౌరారం రాకొండ, లక్నరం, ఆలేరు, చిన్న ముద్దునూరు, అనంతసాగర్, బండపల్లి, గౌరెడ్డి పల్లి, కమ్మరెడ్డిపల్లి ,బొప్పల్లి, అనంతసాగర్, బండపల్లి తదితర గ్రామాలలో ప్రజలు, భక్తులు ఘనంగా నిర్వహించారు పీర్లలకు మొక్కుబడులు ఉన్నవారు శనివారం పొట్టేళ్ల తో కందూరు నిర్వహించి తమ భక్తిని చాటుకుంటారు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భక్తులు వివిధ వేషధారణతో ప్రజలను బెల్లం పానకం తయారు చేసి ప్రజలకు పంచి పెట్టారు చివరి రోజు అందరూ కలిసి అలాయ్ ఆడారు. అనంతరం పీర్లకు బొంగులు చల్లుతూ "దట్టిలన్న మాయ లేదు పోతాడేమో కాసిమ" అంటూ పాటలు పాడుతూ పీర్లకు ఘనంగా వీడ్కోలు పలికారు

కోడేరు : మండలంలోని ఆయా గ్రామాల్లో మొహర్రం పండుగ ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని రేకుల పల్లి గ్రామంలో పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారని ఆ గ్రామ యువకుడు సురేష్ నాయక్ తెలిపారు. త్యాగానికి ప్రతీకగా చెప్పుకునే పీర్ల పండుగను ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఘనంగా నిర్వహించారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పెద్ద కార్పాముల, మరికల్, ముష్టిపల్లి ,గంట్రావుపల్లి, చంద్రకల్, సాతాపూర్, చంద్రమండ తండా, వెన్న చర్ల ,చేన్నపరావుపల్లి ,యాపట్ల, కల్వకోల్ తదితర గ్రామాలల్లో మొహర్రం పండుగను ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు హిందూ ,ముస్లిం అనే భేదం లేకుండా మతసామ రస్యంగా ఏలాంటి ఘర్షణలు లేకుండా ఆనందోత్సవాలతో, భక్తిశ్రద్ధలతో శ్రద్ధలతో ఘనంగా చేశారు. వెన్న చర్ల గ్రామంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, గ్రామ సర్పంచ్ రాధ బాలస్వామి, గంట్రావుపల్లి గ్రామంలో సర్పంచ్ పగడాల చిన్నయ్య, పెద్దకొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి ,పెద్దకారుపాముల గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మరికల్ గ్రామంలో సర్పంచ్ కృష్ణవేణి రాములు, ముష్టిపల్లి గ్రామంలో సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, చంద్ర బండ తండాలో రామ్ లాల్ నాయక్ ,కల్వకోల్ గ్రామంలో సర్పంచ్ ప్రజ్వల అలాగే ఎంపీటీసీలు రవికుమార్, బెట్టరీనాగరాజు ,శశికళ శివశంకర్, రామచంద్రయ్య ,కాజ, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : త్యాగాలకు ప్రతీక అయిన మొహర్రం పండుగ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ.శుభాకాంక్షలు గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ తెలియజేస్తూ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని నాటి కాలంలో ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం సాగు తుందని చెప్పారు. త్యాగాలకు గుర్తుగా హిందూ, ముస్లిం సోదరులు తరతరాలుగా మొహర్రం పండుగను నిర్వహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

బల్మూరు : మండలంలోని వివిధ గ్రామాలలో మొహరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో వివిధ గ్రామాల్లో పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : త్యాగాలకు ప్రతీక అయిన మొహర్రం (పీర్ల పండుగ)ను మండలంలో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం మండల కేంద్రంలో రచ్చబండ వద్ద పీర్ల కలయికను చూసేందుకు జనాలు తండోప తండాలుగా కదలివచ్చారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ దంపతులు ఉపసర్పంచ్ ఇబ్రహీం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.





త్యాగాలకు ప్రతీక మొహరం..

ప్రజలందరు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కూచుకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. పిల్ల పండగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల కేంద్రంలో ఉన్న పిర్లను దర్శించుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధువులు మండల యూవత అధ్యక్షులు వరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేదినేనిపల్లి, చంద్రకల్, తన స్వగ్రామమైన ముష్టిపల్లి గ్రామంలో మొహరం పండుగ ఆఖరి రోజు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర రావు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి మొహరం పండుగ నిదర్శనమని ఆయన అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.





పీర్ల సావిడి నిర్మాణం కోసం3 లక్షల స్థలం వితరణ

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చంద్రబండ తాండ గ్రామంలో నూతన పీర్ల సావిడి నిర్మాణం కోసం స్థానిక సర్పంచ్ రామ్ లాల్ నాయక్ తన సొంత డబ్బులతో దాదాపు 250 గజాల స్థలాన్ని కొనుగోలు చేశారు. స్థలం విలువ 3 లక్షలు అవుతుందని గ్రామ సర్పంచ్ రాంలాల్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచంద్రబండ తాండ గ్రామంలో పీర్ల సావిడి లేనందున గ్రామ ప్రజల కోరిక మేరకు వారి నాన్న, ముడావత్ లక్ష్మణ్ నాయక్ జ్ఞాపకార్థం తన సొంత డబ్బులు దాదాపు 3 లక్షల రూపాయల వ్యయంతో మెయిన్ రోడ్డు గల స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పీర్ల పండుగ సావిడిని నిర్మిస్తున్నానని ఆయన అన్నారు.దాదాపు గ్రామస్తుల13 సంవత్సరాల కలను నిజం చేసినందుకు కృషి చేస్తున్న సర్పంచ్ రామ్ లాల్ నాయక్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పీర్ల సావిడి నిర్మాణానీ తన వంతు ఆర్థిక సహాయం చేయాలని కోరగా ఆయన వెంటనే స్పందించి హామీ ఇవ్వడం జరిగిందని గ్రామ సర్పంచ్ రామ్ రామ్ నాయక్ తెలిపారు. అడిగిన వెంటనే నిర్మాణపు పనులకు ఆర్థిక సాయం చేస్తానని చెప్పిన కొల్లాపూర్ ఎమ్మెల్యేకు సర్పంచ్, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

పచ్చిమిరపకాయలు తింటూ జీపీ కార్మికుల నిరసన

- కనీస వేతనాలు అమలు చేయాలి
- సమస్యలు పరిష్కరించాలంటూ అంబేద్కర్ కు వినతి..
- కార్మికుల ఇబ్బందులు తొలగించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



నవతెలంగాణ- తెలకపల్లి

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె 24వ రోజుకు చేరుకున్నది. ప్రభుత్వ తీరుకు నిరసనగా పచ్చిమిరపకాయలను తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ భద్రత కల్పించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ తోపాటు మండల సహాయ కార్యదర్శి కిష్టయ్య, మండల ఉపాధ్యక్షులు కృష్ణయ్య, బాలస్వామి,వెంకట లక్ష్మయ్య,టౌన్ కార్యదర్శి రాజు, టౌన్ ఉపాధ్యక్షులు బక్కయ్య, నాగయ్య పాల్గొన్నారు

కోడేరు : పారిశుధ్య కార్మికులను శ్రమ దోపిడీ నుండి రక్షించి కనీస వేతనాలను అమలు చేయాలని శనివారం మండల కేంద్రంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వారు కోరారు. ప్రతి ఒక్క కార్మికుడికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బి రాములు , ప్రధాన కార్యదర్శి ఎస్ సాయిబాబు, ఉపాధ్యక్షులు ఎం శేఖర్, సహ కార్యదర్శి ఎండి కాజా, కోశాధికారి ఏసు, శ్రీనివాసులు ,మండల గ్రామపంచాయతీ కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికులు మొక్కవోని దీక్షతో మొహరం పండుగ ను సైతం లెక్కచేయకుండా తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మెను కొనసాగించారు. మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షులు సిద్దయ్య, బిచ్చున, ఆనంద్ ,నరసింహ ,వీ రాజు, ఉదయ్ కుమార్ ,మద్దిలేటి ,వెంకటయ్య, ఏ మల్లేష్, చేన్నమ్మ, ఎల్లమ్మ జలాల రేణుక, కాసిం ,సిద్ధిరాములు, సాదాపూర్ లక్ష్మయ్య, రవి, రాజేందర్ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఊరుకొండ : ప్రతినిత్యం గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు. శనివారం ఊరుకొండ మండల గ్రామపంచాయతీ కార్మికులు కొనసాగిస్తున్న సమ్మె 24వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల ఇబ్బందులు ప్రభుత్వం వెంబడే తొలగించాలని..కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు పరుశురామ్, ఉప అధ్యక్షులు ఆంజనేయులు, బిక్షపతి, కృష్ణయ్య, బాలస్వామి, సత్యనారాయణ, జంగయ్య, అలివేల, కంఠం రాములు, బాలయ్య, ఇదమ్మ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.







నేడు పీవీ విగ్రహావిష్కరణ

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ పట్టణంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో. ఆదివారం పీవీ విగ్రహావిష్కరణ మరియు బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనము నిర్వహించ న్నట్లు ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వి.రఘునాథ్ రావు, దుర్గి శ్రీకాంత్ శర్మ తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలో హౌసింగ్ బోర్డ్ బస్ స్టాప్ దగ్గర ఏర్పాటు చేసిన పి.వి. విగ్రహాన్ని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆవిష్కరిం చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసనమండలి సభ్యులు సురభి వాణీ దేవి, పీవీ నరసింహారావు తనయులు పివి రంగారావు హాజరౌతున్నట్లు వారు పెర్కొన్నారు. .విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కవులు, కళాకారులు, పి.వి.అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు పిలుపునిచ్చారు.

ఎస్సీ, డిపార్ట్మెంట్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- కందనూలు

ఎస్సీ, డిపార్ట్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ నియోజకవర్గ, మండల నూతన కార్యవర్గం, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగాఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్, మల్లే పల్లి, జగన్ చేతుల మీదుగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షులుగా, కుసునురు, సుధాకర్ , తిమ్మాజీపేట మండల ఎస్సీ డిపార్ట్మెంట్, ప్రెసిడెంట్ గా, మోహన్ కుమార్ , తాడూరు మండల ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడిగా, బోనాసి లక్ష్మయ్య , తెలకపల్లి మండల్ ఎస్సీ డిపార్ట్మెంట్ మండల్ అధ్యక్షుడిగా, నడిగడ్డ జంగయ్య , బిజినపల్లి మండల్ ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రెసిడెంట్ గా, వెలుగొండ పరుశరాములు ఎన్నికున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, మాట్లాడుతూ మాకు ఎస్సీ సెల్, మండల అధ్యక్షులుగా నియమించిన మాజీ మంత్రివర్యులు డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి కి మరియు, పార్టీ నాయకులకు పెద్దలకుబి కృతజ్ఞతులమై ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి చేదోడుగా ఉండి పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి నివాసంలో, రాష్ట్ర నాయకులు డాక్టర్ శశిధర్ రెడ్డి ,టిపిసిసి సభ్యులు, బాల గౌడ్ , డీసీసీ జనరల్ సెక్రెటరీ అర్థం రవి , మండల మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ తిమ్మాజిపేట పాండు, తదితరులు ఉన్నారు.



మండలం కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షులుగా లక్ష్మయ్య



నవతెలంగాణ- తాడూర్

ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా కాంగ్రెస్ నూతన బోనాసి లక్ష్మయ్య ఎన్నుక శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి నివాసంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ శశిధర్ రెడ్డి , టీపీసీసీ సభ్యులు, బాల గౌడ్ డీసీసీ జనరల్ సెక్రెటరీ అర్థం రవి, మండల అధ్యక్షులు ఐతోల్ లక్ష్మాయ్యా, ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్, మల్లే పల్లి, జగన్ గారి ఆదేశాల మేరకు తాడూరు మండలనికి చర్ల తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బోనాసి లక్ష్మయ్య మండల ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ సందర్భంగా బోనాసి లక్ష్మయ్య మాట్లాడుతూ నాకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా నియమించిన మాజీ మంత్రివర్యులు డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి పార్టీ నాయకులకు పెద్దలకుబి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్ గడువు జూలై 31 గడువు

కందనూలు : అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో చేరుటకు జూలై 31 చివరితేది అని నాగర్ కర్నూల్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాస్ తెలిపారు, కావున ఇంటర్,ఐటిఐ, ఏదైన రెండేళ్ళ డిప్లొమా కోర్సు పూర్తిచేసిన వారు డిగ్రీకి ధరఖాస్తుచేసుకోవలన్నారు, ముఖ్యంగా చదువు మద్యలోనే ఆపేసిన గృహిణులు,యువతి యువకులు,ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవలన్నారు, మరింత సమాచారం కోసం 7382929779 నంబర్ సంప్రదించాలన్నారు.

పులిజాలలో లోపించిన పారిశుద్ధ్యం

- సర్పంచి లేడు, కార్యదర్శి లేడు.
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నవ తెలంగాణ -అచ్చంపేట

మండల పరిధిలోని పుల్జాల గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం లోపించి స్థానిక ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు పెరిగి అద్వానంగా ఉన్నాయి. పుల్జాల గ్రామపంచాయతీని గతంలో అధికారులు అచ్చంపేట మున్సిపల్ లో విలీనం చేశారు ఇప్పటివరకు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు. సర్పంచ్ లేడు పంచాయతీ కార్యదర్శి బదిలై వారం రోజులు గడుస్తున్న ఇప్పటివరకు అధికారులు ఆ గ్రామపంచాయతీకి పంచాయతీ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు ఇవ్వడం లేదు. ఇప్పటికే గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో ఉన్నారు. దీంతో గ్రామంలో పారిశుద్ధం చూపించింది. పట్టించుకునే వారు కరువయ్యారు ప్రధాన రహదారుల పైన మురుగు నీరుపారుతూ గ్రామమంతా అధ్వానంగా ఉంది. బీసీ కాలనీలో మురుగునీరు రోడ్లపై పాటు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో దోమల బెడదతో అవస్థలు పడుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శి నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.





అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
జోగులాంబ గద్వాల జిల్లా
ఆదివారం 30 జూలై 2023

బాంబు స్క్వాడ్ తనిఖీలు



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్
మొహరం పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ పోలీస్ బందం పీర్ల మజీద్ ల దగ్గర, జన సామర్థ్యం గల ప్రదేశాలలో, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించారు.
ఊట్కూర్ :మొహరం పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఊట్కూర్ లో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా డాగ్ స్క్వాడ్, బాంబు విచ్చినకర పోలీస్ బృందం. పీర్ల మజీద్ ల దగ్గర, జన సామర్థ్యం గల ప్రదేశాలలో, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించారు.

పేద ప్రజలకు సీఎం సహాయ నిధి గొప్ప వరం



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం గద్వాల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైన పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులను సీఎం సహాయ నిధి ద్వారా 50శాతం డబ్బులను రూపంలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ గారు అని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రి లో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం గారి సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కుల అందజేయడం జరిగినది అని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ ఎంపిపిలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు మాజీద్, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, సర్పంచ్ బాలకష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, శాంతన్న, గోపాల్ రెడ్డి, గద్వాల మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

బహుజన్ సమాజ్ పార్టీని ఆదరిస్తున్న మండల ప్రజానికం



ఇటిక్యాల : మండల పరిధిలోని మునుగాల, నక్కలపల్లి, కొత్త దేవరపల్లి గ్రామలలో శనివారం బీఎస్పి నాయకులు పర్యటించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మునగాల, నక్కలపల్లి, కొత్త దేవరపల్లి, ఇటిక్యాల, చాగాపురం, వల్లూరు గ్రామాలకు 03/08/2023 తేదీ గురువారం మరియు 04/08/2023తేదీ శుక్రవారాలలో పర్యటించనున్నారు. జిల్లా అధ్యక్షులు యం.సీ.కేశవరావ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికార పార్టీపై పూర్తిగా వ్యతిరేకత, నిరుత్సాహం, చూపిస్తున్నారని రాష్ట్రంలో మరియు నియోజకవర్గంలో ప్రజలందరూ ప్రజలందరూ ప్రవీణ్ కుమార్ సారును ఆదరిస్తున్నారని రాబోయే ఎలక్షన్స్ లో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని అలంపూర్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అధ్యక్షులు తిరుపాల్ మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో అన్ని పార్టీలను చూసి నిరుత్సాహం పడుతున్నారు కానీ ప్రజలందరూ బహుజన్ సమాజ్ పార్టీపైనే మొగ్గు చూపిస్తున్నారని, బిజెపికి తొత్తుగా బీఆర్ఎస్ పని చేస్తుందని, దేశంలో మతకల్లోలను సష్టిస్తున్న పార్టీలను దేశం నుంచి తరిమికొట్టాలని, దేశం లోపల రాష్ట్రం లోపల అన్ని మతాలను, కులాలను సమానంగా గౌరవించే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని పిలుపునిచ్చారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారుకు ఘన స్వాగతం పలకాలని పెద్ద ఎత్తున ప్రణాళికలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇటిక్యాల మండలం అధ్యక్షులు పి యువరాజ్, మండల సెక్రెటరీ లక్ష్మణ్, బివిఎఫ్ నాయకులు ,నాయకులు వెంకటేశ్వర్లు,అనోక్, నవీన్, మహేష్, నారాయణ, రంగస్వామి, వీరన్న, జయన్న, సురేష్, కే.రాములు, ప్రజీత్ రామకష్ణ టీ పరుశరాములు, సీతారాములు, రాముడు,గౌస్ ఇబ్రహీం, గోకారి, అబ్దుల్, ఖాదీర్, రెహమాన్, వడ్డె చిన్న మద్దిలేటి ,కురవ బాలు,నరేష్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

అంచలంచెలుగా ఎదుగుతూ పేదింటి బిడ్డ 'బండి పృధ్వి'

నవతెలంగాణ- బిజినేపల్లి



నాగర్ కర్నూల్ జిల్లాకు అతి సమీపంగా ఉన్న తోడుకుర్తి గ్రామంలో జన్మించిన బహుజన యువ నాయకుడు పృథ్వి రాజ్ నేడు పోటీ పడుతున్న రాజకీయాలకు దీటుగా తన మైలురాయి ని ఏర్పాటు చేసుకుని బహుజనులలో తన ప్రత్యేకతను చాటుతున్న నేటితరం నాయకుడు. **తల్లిదండ్రులు** : తండ్రి చంద్రశేఖర్ తల్లి శకుంతలమ్మ కు రెండవ సంతానముగా జన్మించిన పృథ్వీ రాజ్ ఇతనికి ముగ్గురు ఆడపడుచులు ఉన్నారు అందులో పెద్ద అక్క చనిపోయింది మిగతా ఇద్దరు ఆడపడుచులు ఉన్నారు ఇతని కుటుంబ నేపథ్యం వ్యవసాయ కుటుంబంలో జన్మించినాడు

విద్యాభ్యాసం : ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు తోడుకుర్తి గ్రామంలోనే విద్యాభ్యాసం జరిగింది ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల అచ్చంపేట నందు మరియు ఇంటర్ శ్రీనివాస పద్మావతి కళాశాల నాగర్ కర్నూల్ లో అభ్యసించి డిగ్రీ పీజీ ఉన్నత విద్య పాలమూరు యూనివర్సిటీ నందు ఎంఫార్మసీ అభ్యసించాడు. రాజకీయ ప్రస్తావనం: విద్యార్థి దశ నుండి బహుజన విద్యార్థి ఫెడరేషన్ సంఘంలో పనిచేస్తూ అనేక విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం చేసి పేద విద్యార్థులకు అండగా ఉంటూ యూనివర్సిటీలో అనేక పోరాటాలు చేసి ధైర్యంగా నిలబడిన వ్యక్తిగా ఉంటూ విద్యార్థి దశ నుండి బహుజన విద్యార్థి ఉద్యమాలలో ప్రముఖంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా తన పోరాటం అని నిర్వచనం ప్రత్యార్థుల భౌతిక దాడులను నాటి అధికార పార్టీ నాయకుల బెదిరింపులు సవాలు ప్రతి సవాళ్లు ఆర్థిక పరిస్థితులు ఎన్నో రకాల వర్తులు ఎన్నెన్నో ఏ వితన పోరాటపటమను అడ్డుకట్ట వేయలేకపోయాయి మహానీయుల ఆశయాలే లక్ష్యంగా వారి సిద్ధాంతాలే మార్గంగా విద్యార్థి దశ నుండి 2018 నవంబర్లో బీఎస్పీ పార్టీలో పనిచేస్తూ మొదటగా అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ తర్వాత పార్టీ ప్రెసిడెంట్ గా ఉంటూ నేడు నాగర్ కర్నూల్ జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు స్థాయికి ఎదిగిన బండి పృథ్వీరాజ్ ఎం ఫార్మసీ తెలంగాణ మరియు నాగర్ కర్నూల్ జిల్లా ప్రజానికం తరఫున ఆర్థిక శుభాకాంక్షలు పొద్దున్నే లేస్తూ బహుజన రాజ్యాధికారం అంటూ జిల్లాలో ఎక్కడ సమస్య ఉన్న దాని పై పోరాడి అధికారపాటి నాయకులు ఎన్నో కేసులు పెట్టిన బాధితులకు అండగా ఉంటూ స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలపై ప్రతినిత్యం ధర్నాలు దీక్షలు రాస్తారోకోలు ముట్టడులు రకరకాల పోరాటాలు నడుపుతూ దశాబ్ది కాలానికి పైగా బహుజన ఉద్యమాలకు తన జీవితాన్ని అర్పిస్తున్న యువ నాయకుడు బండి పృథ్వీరాజ్ నాగర్ కర్నూల్ జిల్లా బహుజన సమాజ్ పార్టీ స్థాయికి నాగర్ కర్నూల్ గడ్డపై అధికార పార్టీకి పోటాపోటీగా బహుజన సమాజ్ పార్టీని నిలబెట్టిన ఘనత ఈ యువ నాయకుడి నీ నడిపిన కార్యక్రమాలకు పోరాటాలకు దక్కుతుంది బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనను నమ్మే ఒక జిల్లా రాజకీయాలను అప్పగించారంటే బండి పృథ్వీరాజ్ పోరాటాల పటిమను ఆయన పట్టుదలను అర్థం చేసుకోవచ్చు ఇలాంటి నాయకులు బహుజన రాజకీయాల లో ఉండడం మనకు గర్వకారణం యువతకు ఆదర్శంగా భవిష్యత్తు బహుజన రాజకీయాల లో రాణించి మన సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తాను ఇంకా ఉన్నత రాజకీయాల వైపు అడుగు వేయాలని ఈ నాగర్ కర్నూల్ జిల్లా బహుజనులు మనసారా కోరుకుంటున్నారు.

ఘనంగా మొహర్రం





నవతెలంగణ-ధరూర్
కె.టి.దొడ్డి మండలంలోని పాతపాలెం గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు సుభాష్ ఆహ్వానం మేరకు పాతపాలెం గ్రామంలో మొహరం వేడుకల సందర్భంగా మాసుమాన్ సుభాన్ పీర్లను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ దర్శించుకున్నారు.దర్గా దగ్గర ముస్లీం మతపెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం



నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు బట్టు రంగస్వామి నివాసంలో ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు ఆలూరు వెంకట్రాములు, కె.టి దొడ్డి మండల సమన్వయకర్తలు అంజి, భీమన్ గౌడ్, ఏసు, దస్తగిరి గౌడ్,గ్రామ నాయకులు ఎమునప్ప, ఎం.రంగస్వామి, గుండప్ప, టి.చంద్రాయుడు, చాకలి నరేష్, తిమ్మప్ప, ఎం.ఆంజనేయులు, ఎరుకలి వెంకటేష్, కురుసలి గోపి, కె.టి.దొడ్డి మండల నాయకులు గజేంద్ర, సామియేల్, స్వామి, రాముడు, బి.స్వామి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, కార్యదర్శి రాము, నాయకులు పరశురాముడు,జగదీష్, మల్దకల్ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు దాసరపల్లి రాముడు, లక్ష్మన్న, ఆశన్న, నేతన్న అమరేశ్, భూపతి నాయుడు పాల్గొన్నారు.

ధరూర్ : కేటి దొడ్డి మండలంలోని చింతలకుంట గ్రామంలో మైనారిటీ మత పెద్దల ఆధ్వర్యంలో మొహరం పీర్ల పండుగ ను శనివారం ఘనంగా నిర్వహించారు. హిందూ ముస్లిం తేడాలేకుండా అందరూ కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకొన్నారు.కుల మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. భక్తులు పీర్లకు దట్టీలు సమర్పించి మలీజా, మటికలతో ఫాతెహాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.శనివారం సాయంత్రం చింతలకుంట గ్రామంలోపీర్లచావిడీ వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. పెద్దసంఖ్యలో భక్తులు అలావ్ చుట్టుగా చిందులు తొక్కుతూ అసోయ్దూలా అంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. రాత్రి దాక పీర్లను ఎత్తుకొని ఆటలాడారు. పీర్ల పండుగ సందర్భంగా వివిధ రకాల వేషధారణలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాత్రి పీర్లను ఊరిచివరలో ఉన్న బావిలో నిమజ్జనం చేశారు. దీంతో వారం రోజులుగా కొనసాగిన పీర్ల పండుగ నేటితో తో ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణమ్మ ఉపసర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపిటిసి గోవిందరెడ్డి, సింగిల్ విండ్ డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, ముస్లిం మత పెద్దలు సాలెం, బడే సాబ్, మండల కో ఆప్షన్స్ సభ్యుడు హుస్సేన్, పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : మొహరం పండుగ సందర్భంగా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు నారాయణపేట జిల్లా కేంద్రంలోని పళ్ళా ఏరియాలో పీర్ల ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముస్లిం మత పెద్దలతో మాట్లాడి పోలీస్ అధికారులకు భద్రతాపరమైన సూచనలు సలహాలు చేశారు. పీర్ల ఊరేగింపు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు.ఎస్పీ తో పాటు డిఎస్పి కే. సత్యనారాయణ, పోలీసు అధికారులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

హసన్ హుస్సేన్ పీర్ల ను దర్శించుకున్న ఎమ్మెల్యే
నవ తెలంగాణ -ఊట్కూర్
మండల కేంద్రమైన ఊట్కూరులో హసన్ హుస్సేన్ పీర్లను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించుకుని పట్టీలు సమర్పించి ప్రత్యేక పాతియాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు భక్తులు పాల్గొన్నారు

పీర్లను దర్శించుకున్న జిల్లా ఎస్పీ
ఊట్కూర్ లోని హుస్సేన్ హుస్సేన్ లను నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు దర్శించుకుని ప్రత్యేక పాతియా ను చేయించారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



రైతుల రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలి

- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్
నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి,అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికల ప్రచారంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి రాగానే మర్చిపోయారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిన ఇదివరకు రుణమాఫీ చేయలేదని అన్నారు. ఎన్నికలు వస్తున్న కూడా ఇంతవరకు రైతులకు రుణమాఫీ చేయ కుండా రైతులను రుణగ్రస్తుల్ని చేస్తున్నటువంటి పరిస్థితి కొనసాగుతుందన్నారు. వెంటనే రైతులకు రుణాలు ఏకకాలంలో మాఫీ చేసి రుణ విముక్తుల్ని చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, సబ్సిడీపై ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్పొరేట్ వ్యవసాయ చట్టాల రద్దు కోసం దేశ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో చారిత్రాత్మకమైన రైతు పోరాటం ఢిల్లీలో 14 నెలలుగా నిరాఘాటంగా వాన, చలి, ఎండ ఎంత ఉన్నా కరోనా ఉధృతిని సైతం లెక్కచేయకుండా జరిగిన ఉద్యమ తాకిడికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలతో చర్చలకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈసందర్భంలో రైతు సంఘాల ప్రతినిధులతో చర్చల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలని, ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే రైతు సంఘం, వ్యవసాయ సంఘాలలో అధిక సంఖ్యలో సభ్యులుగా చేరాలని రైతు కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హాజీ మల్లంగ్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నీలి కాశన్న, దామోదర్, లోడోల వెంకటయ్య, దాసరి వెంకట రాములు, వన్నెకారి కృష్ణ, పేట దస్తప్ప, కుమ్మరి తాయప్ప, చుక్క కురుమప్ప, మిట్టే శేఖర్, గోటూరు రవి తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌కి వినతి



నవతెలంగాణ- కందనూలు
నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసి ఆధ్వర్యంలో టీఎన్జీవో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమం లో జెఎసి అధ్యక్షులు బాలయ్య మాట్లాడుతూ 2006లో ఉపాధి హామీ పథకం నిర్వహణకు ప్రతిజిల్లాలో డిఎస్‌సి చే వివిధ హెూదాలలో ప్రభుత్వ ఉత్తర్వుల కు అనుగుణంగా కాంట్రాక్ట్ పద్దతి లో నియామకం చేయబడింది. రాష్ట్రం లో గ్రామీణ అభివృద్ధి శాఖ లో వివిధ హెూదాలలో మొత్తం 3874మంది కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేయుచున్నారు.దయచేసి మాకు మా ఎంజి ఎన్ఆర్ ఈజిఏ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా ఎస్ఇఆర్పి ఉద్యోగులకు ఇచ్చిన విధంగా పే స్కేల్ వర్తింపు చేయుటకు ముఖ్య మంత్రి తో జరిగే ఉద్యోగ సంఘాల సమావేశం లో మా తరపు నుండి ప్రకటన చేయించవలసింగ కోరుతున్నాం. కార్యక్రమం లో..ఉపాధి హామీ జిల్లా జెఎసి అధ్యక్షులు బాలయ్య ,కోశాధికారి ఆనంద్ ,ప్రధాన కార్యదర్శి రవి రాజ్ ,కో కన్వీనర్ భాస్కర్, కంప్యూటర్ ఆపరేటర్ సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణ.సభ్యులు, శ్రీనివాసులు, మల్లికార్జున్, ఉమాపతి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు

నేడు మాదిగల విశ్వరూప సన్నాహక సభను



నవతెలంగాణ -గట్టు
మండలం బల్గెర గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో శనివారం నాడు బలిగేర గ్రామంలో నిర్వహించారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బల్గెర ఏసన్న అధ్యక్షతన ఈ సమావేశానికి సీనియర్ నాయకులు బల్గెర ముక్కెరన్న హాజరై మాట్లాడుతూ... ఆదివారము నాడు జడ్చర్ల లో జరిగే మాదిగల సన్నాహక సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా గట్టు మండలంలోని ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బల్గెర ముక్కెరన్న అన్నారు. ప్రస్తుత కేంద్ర బిజెపి ప్రభుత్వం గతంలో ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టకుండా మాదిగలను,మాదిగ ఉపకులాల ప్రజలను మోసం చేయడం సరికాదన్నారు.ఇప్పటికైనా కేంద్ర బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఏబిసిడి వర్గీకరణ పట్ల ఇచ్చిన ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే మాదిగల విశ్వరూపం చూడాల్సివస్తుందన్నారు. ఈ ఎమ్మార్పీఎస్ నాయకులు బల్గెర ముక్కరయ్య, బల్గెర ఏసన్న,ఫ్రాన్సిస్,మోజేశ్,బెంజమెన్, ఏసురాజు,నాగరాజు,దేవదాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల కేంద్రంలో వైయస్సార్ చౌరస్తాలో ఒక భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు శనివారం మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి సభాధ్యక్షులు గంజిపేట పరుశరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ మాట్లాడుతూ...జూలై 30 వ తేదీన జడ్చర్ల లో జరిగే మాదిగల విశ్వరూప సన్నాహక సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యశ్రీ మందకష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా జిల్లాలోని అన్ని మండల ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పీ ఎమ్మెసేఫ్ అనుబంధ సంఘాల నాయకులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పట్ల హామీ ఇచ్చి నేటికి పార్లమెంట్ లో బిల్లు పెట్టకపోవడం మాదిగలతో పాటు మాదిగ ఉపకులాలను మోసం చేయడమే అన్నారు.ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పట్ల మౌనం వీడి పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఏకగ్రీవ ఆమోదం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ డిమాండ్ చేశారు.లేదంటే ఆగస్టు రెండవ వారంలో హైదరాబాద్ లో నిర్వహించే మాదిగల విశ్వరూప సభ ద్వారా మాదిగల ఆక్రోశాన్ని ఆవేశాన్ని రుచిచూడక తప్పదన్నారు ఈ సమావేశంలో కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి సహకరించండి : ఆలయ చైర్మన్, ఈవో



నవతెలంగాణ-మల్దకల్
మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కష్ణమాన్య పట్వారి ప్రహల్లాద రావు, కార్యనిర్వాణాధికారి సత్య చంద్రారెడ్డి తెలిపారు. శనివారం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం అపర తిరుపతిగా చేయాలని దైవ సంకల్పము అనుసరము దేవాలయానికి సప్త ద్వారములు ఏర్పాటు చేయాలని సంకల్పించుకోగా మొదటి ద్వారం బాణాల శేషఫణి, రెండవ ద్వారం తన ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు, మూడవ ద్వారమునకు ఇంకా ఎవరు దాతలు రాలేదని, నాలుగవ ద్వారం శ్యాంసుందర్, శివ శివాని స్కూల్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే దేవాలయంలో ఉత్తర ద్వారం పెద్దొడ్డి రామకష్ణ చేయిస్తున్నాడని, ఇంకా దక్షిణ ద్వారం, విష్ణువు, లక్ష్మీదేవి ద్వారాలను దాతలు ముందుకు వచ్చి చేయించాలని తెలిపారు. టేకు కలపతో రమణీయంగా విగ్రహాల రూపులను తయారు చేయించి బ్రహ్మోత్సవాల లోపు సప్త ద్వారాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే విష్ణు వైకుంఠ, లక్ష్మీదేవి ద్వారాలకు వెండి కవచాన్ని తోడిగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేవాలయం మొత్తం సీసీ వేయించి గ్రానైట్ వేయించడానికి దాతలు ముందుకు రావాలన్నారు. ప్రస్తుతం ఒకటవ ద్వారం నుండి 4వ ద్వారం వరకు ర్యాలంపాడు భక్తుడు నరసింహులు గౌడ్ సిసి, గ్రానైట్ వేయించి క్యూ లైన్ కొరకు ముం దస్తుగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో అనేకమంది సహకరిస్తున్ననందున ధన్యవాదములు తెలిపారు. ఈవో సత్య చంద్రారెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిలో భాగంగా దాతలు విశేషంగా స్పందించి సహకరిస్తున్నారని తెలిపారు. రేకుల షెడ్లు, ముందు భాగము దేవాలయంలోపల్లి భాగం వేయించారని, రథాన్ని దామ శంకరయ్య చేయించారని తెలిపారు. కోనేరు పరిశుభ్రం చేశామని అట్టి పవిత్ర జలాలతో ఉదయం బిందేసేవా ద్వార శ్రీస్వామివారి కి అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సప్త ద్వారాల ఏర్పాటుకు గాను దాతలు ముందుకు వస్తే ఇంకా మిగిలిన ద్వారాలు పనులను బ్రహ్మోత్సవాల లోపు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు మధు సూదనాచారి, రవి, రామచంద్రారెడ్డి, వీరారెడ్డి, నరసింహులు గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అవినీతిపై చర్చకు సిద్ధమా ?

- కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ సవాల్

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్
ఎమ్మెల్యే అవినీతిపై చర్చకు బిఆర్ఎస్ నాయకులు సిద్ధమా అని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో సవాల్ విసిరారు.జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఇసుక,మట్టి మాఫియా నడిపిస్తూ అవినీతి రాజ్యం నెలకొల్పారని అన్నారు.జాయమ్మ చెరువు నీళ్ళు నింపి రైతుల కాళ్ళు కడిగి ఓట్లు అడుగుతామన్న ఈ ఎమ్మెల్యేలకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.కనిపించిన ఖాళీ స్థలాలను దారాదత్తం చేసే పనిలో ఉన్నారని అన్నారు.పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి రాయిచూర్ లో విద్యా సంస్థల ద్వారా దోపిడీ చేస్తుంటే,మక్తల్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నారాయణపేట లో విద్యాసంస్థతో దోపిడీ చేస్తున్నారన్నారు.నారాయణపేట లో ఎస్ ఎల్ డి సి(సిఎస్ఆర్ మెమోరియల్ కాలేజి)స్థలం అన్యాక్రాంతం అయిన ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.అలాగే బస్ షెల్టర్ నిర్మాణానికి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేస్తే అదే బి ఆర్ ఎస్ నాయకుడు అడ్డుకుంటే,కాలేజి గ్రౌండ్ లో గోడ కూల్చి వెస్త చర్యలు ఎందుకు లేవని అన్నారు.కాలేజి మైదానంలో స్టేడియం నిర్మిస్తామని మంత్రులు కే టి ఆర్,హరీష్ రావు పోటీ పడి ప్రకటించిన కోట్లాది నిధులు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు.కానీ నేడు గ్రౌండ్ ను దారాదత్తం చేసే పనిలో ఉన్నారని అన్నారు.కాలేజి గ్రౌండ్ ను దారాదత్తం చేస్తే ఉప్పెన తప్పదు అని హెచ్చరించారు.నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అవినీతిలో కూరుకుపోయి స్టే మీద ఉన్నారని, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అవినీతి త్వరలో బయట పడుతుందని అన్నారు.పార్టీలు మారిన ఈ ఎమ్మెల్యేలు ప్రజాసేవ కోసం రాలేదని స్వార్థం కోసం వచ్చారని అన్నారు.అన్ని ఆధారాలు ఉన్నాయని ఎక్కడికి చర్చకు వస్తే నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.కాలేజ్ గ్రౌండ్,డిగ్రీ కాలేజి స్థలం జోలికి వేస్తే సహించేది లేదని త్వరలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి బండారం బయట పెడతానని హెచ్చరించారు.